క్లుప్తంగా

పంట నమోదు తప్పనిసరి

కంబదూరు: రైతులు సాగుచేసిన ప్రతి పంటనూ తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని అప్పుడే ప్రభుత్వం ద్వారా వచ్చే పెట్టుబడి రాయితీ, బీమా, మద్దతు ధర, పంట కొనుగోలు వర్తిస్తాయని మండల వ్యవసాయాధికారి జాఫర్ సూచించారు. గురువారం మండలంలోని పాళ్లూరు గ్రామంలో చేపట్టిన పంట నమోదు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. అలాగే గ్రామంలో సాగు చేసిన వరి, మొక్క జొన్న,వేరుశనగ పంటలను పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీదేవమ్మ, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

శంకరయ్య సేవలు మరువలేనివి

కళ్యాణదుర్గం: తహసీల్దార్ శంకరయ్య సేవలు మరువలేనివని ఆర్డీఓ నిశాంత్ రెడ్డి అన్నారు. స్థానిక రెవెన్యూ డివిజినల్ కార్యాలయంలో గురువారం డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతిలో భాగంగా బదిలీపై వెళ్తున్న శంకరయ్యకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఆర్డీఓ కార్యాలయ ఏఓ భూషణం, డివిజినల్ సర్వేయర్ వెంకటరత్నం, రాయదుర్గం తహసీల్దార్ మారుతి, కళ్యాణదుర్గం ఇన్‌చార్జ్ నాగరాజు, ఆర్ఐ కృష్ణ, మండల సర్వేయర్ పద్మ, వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

టౌన్‌బ్యాంకు పాలక వర్గానికి సన్మానం

ఉరవకొండ: స్థానిక కోఆపరేటివ్ టౌన్‌బ్యాంకు సభ్యులను గురువారం దేవాంగ కల్యాణ మండపంలో దేవాంగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. టౌన్‌బ్యాంకు అధ్యక్షుడు సాధు కుళ్లాయిస్వామి, ఉపాధ్యక్షుడు చెంగల మహేశ్వర, సభ్యులు సాధు వెంకటస్వామి, గిద్దలూరు వెంకటేసును సన్మానించారు. కార్యక్రమంలో దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు చెంగల మహేష్, ఉపాధ్యక్షులు మిడతల విశ్వనాథ్, నిమ్మల వెంకటరమణ, బాలచంద్ర, చెంగల అమరేష్, సూర్యనారాయణ, పోసా రామాంజనేయులు పాల్గొన్నారు.

నేడు మంత్రి పర్యటన

కంబదూరు: మంత్రి ఉషశ్రీచరణ్ శుక్రవారం కంబదూరు మండల కేంద్రంలో పర్యటించనున్నట్లు సచివాలయాల మండల కన్వీనర్ సాకే గంగాధర్ గురువారం తెలిపారు. స్థానిక హైస్కూల్ పాఠశాల సమీపంలోని ఐ.సుధీర్ వ్యవసాయ క్షేత్రంలో ఉదయం 10 గంటలకు మండలంలోని సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో మంత్రి విస్తృస్థాయి సమావేశం నిర్వహిస్తారన్నారు. మంత్రి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

కుష్టువ్యాధి నివారణకు కృషి

విడపనకల్లు: కుష్టువ్యాధి నివారణకు సమష్టిగా కృషి చేద్దామని వక్తలు పిలుపునిచ్చారు. మండలంలోని ఉండబండ గ్రామంలో గురువారం పంచాయతీ కార్యదర్శి మునాఫ్, సర్పంచు అన్నపూర్ణ, ఆరోగ్య సిబ్బంది కలసి కుష్టువ్యాధి రహిత రాష్ట్రంగా పని చేద్దామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సీహెచ్ఓ మమత, ఏఎన్ఎం మంజుల పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ నాయకుడి మృతి

గుమ్మఘట్ట: మండలంలోని 75 వీరాపురం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు గోవిందరెడ్డి(61) గుండెపోటుతో గురువారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి గ్రామానికి చేరుకుని మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉపేంద్రరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు పీఎస్ మహేష్, మండల కన్వీనర్ మంజునాథ, నాయకులు కొత్తపల్లి సత్యనారాయణరెడ్డి, ఆర్టీ కాంతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ లీకై ముగ్గురికి గాయాలు

ఉరవకొండ: స్థానిక 10వ వార్డు రంగావీధిలో నివాసముంటున్న చేనేత కార్మికుడు రామాంజినేయులు ఇంట్లో గురువారం రాత్రి గ్యాస్ లీకై మంటలు చేలరేగిన ఘటనలో ముగ్గురికి గాయాలయ్యాయి. రామాంజినేయులు భార్య ఇంట్లో వంట చేస్తుండగా గ్యాస్ లీకై మంటలు వ్యాపించాయి. మంటలు ఆర్పే ప్రయత్నంలో రామాంజనేయులు, అతని భార్య మంజుల, కుమారుడు గిరిప్రసాద్‌కు గాయాలయ్యాయి. అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు వచ్చి మంటలు ఆర్పేశారు. గాయపడ్డవారిని సీఐ హరినాథ్ 108లో ఆస్పత్రికి తరలించారు.

షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం

కళ్యాణదుర్గం రూరల్: మండలంలోని దురదకుంట గ్రామంలో గురువారం రాత్రి షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. గ్రామంలోని దొణతిమ్మ, అక్కమ్మ దంపతులు పొలం పనులకు వెళ్లారు. ఆ సమయంలో ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగడంతో మంటలు వ్యాపించాయి. ఫైర్ సిబ్బంది వచ్చి మంటలను ఆర్పేశారు. అప్పటికే ఇంట్లోని తిండి సామగ్రి, దుస్తులు, రూ.85 వేల నగదు, మూడు తులాల బంగారు ఆభరణాలు ,ఫ్రిజ్, టీవీ, కాలిపోయాయని బాధితులు వాపోయారు. సుమారు రూ.3 లక్షలు నష్టం జరిగిందని, అధికారులు ఆదుకోవాలని వేడుకున్నారు.

చింతకాయలు తిని మేకల మృతి

కుందుర్పి: మండలంలోని మహంతపురంలో గురువారం సాయంత్రం చింతకాయలు తిని తొమ్మిది మేకలు మృతి చెందినట్లు బాధిత రైతు నరసప్ప వాపోయాడు. రోజులాగే గురువారం నరసప్ప తన మేకలను మేతకు తీసుకెళ్లగా అడవిలో ఓ చింత చెట్టుకింద పడి ఉన్న చింతకాయలను తిన్నాయి. దీంతో మేకలు అనారోగ్యానికి గురై గంట వ్యవధిలో మృతి చెందాయన్నాడు. రూ.1.10 లక్షలు నష్టం వాటిల్లిందన్నాడు. పశు వైద్య సిబ్బంది, రెవెన్యూ అధికారులు మృతి చెందిన మేకలను పరిశీలించారు.

పేదల జీవితాల్లో సంక్షేమ వెలుగు


బొమ్మనహాళ్: కొలగానహళ్లిలో సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి


కూడేరు: సంక్షేమ బుక్‌లెట్‌ను అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వ, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ


కళ్యాణదుర్గం: మహిళలకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్

- 'గడప గడపకూ మన ప్రభుత్వం'లో ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి



- ఈ ఫొటోలో ఉన్న మహిళ పేరు బోయ అంజినమ్మ. కొలగానహళ్లి గ్రామం బొమ్మనహాళ్ మండలం. మూడున్నరేళ్లుగా వివిధ పథకాల కింద ఆమె కుటుంబానికి రూ. 3,68,998 లబ్ధి చేకూరింది. వైఎస్సార్ సున్నా వడ్డీ రూ. 4,452, జగనన్న అమ్మ ఒడి రూ. 42 వేలు, వైఎస్సార్ ఆసరా రూ. 10,546, వైఎస్సార్ పింఛన్ కానుక రూ. 1,12,000, ఇంటి స్థలం రూ. 2 లక్షల దాకా లబ్ధి కలిగింది. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేసిన మేలును ఎప్పటికీ మరువలేమని ఆమె ఆనందం వ్యక్తం చేసింది. వచ్చే ఎన్నికల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికు మద్దతు ఇస్తామని తెలిపింది.

బొమ్మనహాళ్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాలతో పాటు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపారని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. మండలంలోని కొలగానహళ్లి, మైలాపురం గ్రామాల్లో గురువారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. విప్ ఇంటింటికీ వెళ్లి మూడున్నరేళ్లలో ప్రభుత్వం అందించిన లబ్ధిని వివరించారు. అనంతరం విప్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలను అర్హులై ప్రతి ఒక్కరికీ అందించాలనే సంకల్పంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అడుగులు వేస్తున్నారని, పేదల ముఖాల్లో చిరునవ్వే లక్ష్యంగా పాలన సాగిస్తున్నారన్నారు. జగనన్న ప్రభుత్వానికి గడప గడపలో అపూర్వ ప్రజాదరణ లభిస్తోందన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు పాలనంతా అవినీతి, మోసం, అబద్ధాలతో సాగిందన్నారు. 2014 ఎన్నికల్లో హామీలను గుప్పించి అధికారం చేపట్టిన వెంటనే ప్రజలను నిలువునా మోసం చేశారన్నారు. ఇప్పుడు మళ్లీ తాను అధికారంలోకొస్తే ప్రజలకు మరింత మేలు చేస్తానని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. అనంతరం మండలంలోని ఉద్దేహాళ్ గ్రామ సమీపంలోని వేదావతి హగరి నదిపై ఉన్న కాజ్‌వేకు రూ.30 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ షకీలాబేగం, ఈఓపీఆర్‌డీ విజయమ్మ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఈశ్వర రెడ్డి, ఎంపీపీ పద్మ, వైస్ ఎంపీపీ రమేష్, సర్పంచ్ అనిత, ఎంపీటీసీ తిమ్మప్ప, వైఎస్సార్‌సీపీ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, అనంతరాజు, రాజప్ప, శ్రీకాంత్‌రెడ్డి, రాళ్ల తిమ్మారెడ్డి, వన్నూరుస్వామి, కృష్ణ ఆనంద్, సర్మస్, జయరామ్‌రెడ్డి, కోటేశ్వరరెడ్డి, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ మేలును మరువం

కూడేరు: గతంలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేసి లబ్ధి చేకూర్చారు. ఆయన మేలును ఎన్నటికీ మరువమని లబ్ధిదారులు ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ ఎదుట స్పష్టం చేశారు. గురువారం కూడేరు సచివాలయం-2 పరిధిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా అందించిన లబ్ధి గురించి వివరించారు. సీఎం పాలన పట్ల ప్రజలు సంతృప్తిని వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సీఎం జగన్‌ను ఆశీర్వదించాలని కోరారు. సత్యసాయి కాలనీలో గత కొన్నేళ్లుగా నెలకొన్న తాగునీటి సమస్యకు పరిష్కార మార్గం చూపినందుకు కాలనీవాసులు వారిని సత్కరించి కృతజ్ఞతలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నారాయణరెడ్డి , వైస్ ఎంపీపీలు సుబ్బమ్మ, దేవా, ఎంపీటీసీ సభ్యురాలు తోపుదుర్తి వెంకటలక్ష్మమ్మ, కో ఆప్షన్ సభ్యుడు సర్దార్, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వైఎస్సార్‌సీపీ నేతలు బైరెడ్డి రామచంద్రారెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, తోపుదుర్తి రామాంజనేయులు, క్రిష్టప్ప, బొజ్జన్న, ఎర్రనాగప్ప, శంకర్‌రెడ్డి, దేవరాజ్, శంకర్ నాయక్, శివరావు, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి ఉషశ్రీచరణ్

కళ్యాణదుర్గం రూరల్: పేద ప్రజల సంక్షేమమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని మంత్రి ఉషశ్రీచరణ్ అన్నారు. మండలంలోని ముద్దినాయనపల్లి పంచాయతీ పరిధిలోని పీటీఆర్ పల్లి, పీటీఆర్‌పల్లి తండా పంచాయతీల్లో గురువారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ జగనన్న పాలనలో పేదలందరికీ ఇంటిముంగిటే సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. పైరవీలు, రాజకీయ వివక్షకు తావులేకుండా పాలన సాగుతోందన్నారు. అర్హులందరికీ అమ్మ ఒడి, చేయూత, రైతు భరోసా, పింఛన్ పక్కా ఇళ్లు తదితర పథకాలు అందజేస్తున్నామన్నారు. అంతేకాకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, మహిళలకు జగనన్న ప్రభుత్వంలో ఆత్మగౌరవం పెరిగిందన్నారు. టీడీపీ నాయకుల మాయమాటలను ఎవరూ నమ్మవద్దని హితువు పలికారు. కార్యక్రమంలో సర్పంచులు చంద్రానాయక్, సీతమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు బొమ్మన్న, ఎంపీటీసీ పక్కీరమ్మ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ భాస్కర్‌రెడ్డి, నాయకులు నగేష్‌నాయక్, శివలింగారెడ్డి, భాస్కర్‌రెడ్డి, మాజీ వైస్ సర్పంచు రామాంజనరెడ్డి, వీరాంజనేయులు, అంజన్‌రెడ్డి, గంగన్న, నరేంద్రరెడ్డి, మోహన్‌రెడ్డి, బ్రహ్మయ్య, అధికారులు పాల్గొన్నారు.

కుందుర్పి: మండల కేంద్రంలో గురువారం సాయంత్రం నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి ఉషశ్రీచరణ్‌కు స్థానికుల నుంచి విశేష స్పందన లభించింది. మంత్రి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. సీఎం జగనన్న తమకు బోలెడు పథకాలు అందిస్తూ సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని లబ్ధిదారులు మంత్రితో ఆనందం వ్యక్తం చేశారు మంత్రి మాట్లాడుతూ ప్రజాసంక్షేమమే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలంటే మరోసారి జగనన్న సీఎంగా ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు రాధాస్వామి, ఎంపీపీ కమలమ్మ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పాలాక్షి, వైస్ ఎంపీపీలు బీజప్ప, శ్రీలక్ష్మి, సర్పంచులు మారుతేశ్వరి, గంగాధర, ప్రభాకర్, అతావుల్లా, ఎంపీటీసీ గంగమ్మ, మాజీ సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి, నాయకులు మర్చంట్ గోపాల్, వార్డు సభ్యులు మంజునాథ్, రామూర్తి, జెడ్పీ మాజీ సభ్యుడు రాజగోపాల్, పాఠశాల కమిటీ చైర్మన్ లక్ష్మణమూర్తి, మంగళిమూర్తి, సుబ్రి తదితరులు పాల్గొన్నారు.

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

కణేకల్లు: మండలంలోని రచ్చుమర్రి గ్రామంలో శుక్రవారం ఉదయం 7గంటలకు విప్ కాపు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆలూరు చిక్కణ్ణ, పట్టణ కన్వీనర్ టి.కేశవరెడ్డి, నాయకులు భీమన్న, వెంకటేశులు, గోపాల్ గురువారం తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు హాజరు కావాలని వారు విజ్ఞప్తి చేశారు.

కూడేరు: మండలంలోని కడదరకుంటలో శుక్రవారం ఉదయం 9 గంటలకు ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జెడ్పీ డీసీ సభ్యురాలు తుప్పటి అశ్విని, ఎంపీపీ నారాయణరెడ్డి గురువారం తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, వైఎస్సార్ సీపీ నేతలు హాజరు కావాలని వారు కోరారు.

చిరుధాన్యాల సాగు లాభదాయకం

విడపనకల్లు: చిరుధాన్యాల సాగు ఎంతో లాభదాయకమని ఉరవకొండ వ్యవసాయ శాఖ డివిజన్ అధికారి పద్మజ, మండల వ్యవసాయాధికారి పెన్నయ్య అన్నారు.గురువారం మండలంలోని పాల్తూరు గ్రామంలో అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం 2023 కార్యక్రమాన్ని నిర్వహించారు. చిరు ధాన్యాల సాగు ఏర్పాటుకు దిశగా ఉండబండ గ్రామాన్ని ఎంపిక చేసినట్లు వ్యవసాయాధాకారి తెలిపారు. ఈ సందర్భంగా రైతులకు చిరుధాన్యాల సాగుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారులు ఏఈఓ రాఘవేంద్ర, విడపనకల్లు సొసైటీ చైర్మన్ శ్రీరాములు, వీఆర్వో పక్కీరప్ప, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, సచివాలయ,ఆర్‌బీకే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

అగ్రికల్చర్ అసిస్టెంట్‌కు సన్మానం

కళ్యాణదుర్గం రూరల్: మండలంలోని తూర్పుకోడిపల్లి సచివాలయంలో అగ్రికల్చర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న కేబీ రామాంజనేయులను సన్మానించారు. ఇటీవల ఆయన గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ అవార్డు అందుకున్నారు. గురువారం తూర్పుకోడిపల్లి సచివాలయంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ బాలాజీ, పంచాయతీ కార్యదర్శి గోవిందు, సచివాలయ సిబ్బంది ఆయనను సత్కరించారు.

తక్షణ సాయం అందజేత

కుందుర్పి: మండలంలోని ఎనుములదొడ్డి గ్రామంలో గురువారం కుంటి బొజ్జప్ప(55) అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వైస్ ఎంపీపీ బీజప్ప వైఎస్సార్‌సీపీ నాయకులు బొమ్మలింగ, తిప్పేస్వామి, బాదవల్లెప్ప, వెల్ఫేర్ అసిస్టెంట్ తిమ్మరాయుడు, వలంటర్ పద్మావతి తదితరులు వైఎస్సార్ బీమా తక్షణ సాయం కింద మృతుడి కుటుంబానికి రూ.10,000 అందజేశారు.

యాజమాన్య పద్ధతులు పాటించాలి

కళ్యాణదుర్గం రూరల్: అరటి పంట సాగు చేసిన రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలని ఉద్యానవన అధికారి ధనుంజయ సూచించారు. మండలంలోని బోరంపల్లిలో గురువారం రైతు మంజునాథ్‌రెడ్డి సాగుచేసిన అరటి తోటలో తోటబడి కార్యక్రమం నిర్వహించారు. అరటి మొక్కలు వయస్సును బట్టి ఏఏ సమయంలో ఏఏ మందులు ఎంత మోతాదులో వాడాలి. సూక్ష్మపోషకాల ప్రాముఖ్యత తదితర అంశాలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ అమృతకుమార్, రైతులు వెంకటేశులు, ప్రభాకర్‌రెడ్డి, మహదేవరెడ్డి, వెల్ఫేర్ అసిస్టెంట్ చెన్నకేశవరెడ్డి పాల్గొన్నారు.

ఆర్బీకే తనిఖీ

శెట్టూరు: మండలంలోని చెర్లోపల్లి ఆర్బీకే కేంద్రాన్ని ఏడీఏ యల్లప్ప ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఆర్బీకేలో ఏర్పాటు చేసిన చానల్ పనితీరు, సిబ్బంది హాజరు, స్టాక్ రిజిస్టర్లు పరిశీలించారు. ఈ-క్రాప్ నమోదు, పంటల సాగు, ఎరువుల పంపిణీ విషయాలపై ఆరా తీశారు అనంతరం నూతనంగా నిర్మిస్తున్న ఆర్బీకే కేంద్రం నిర్మాణాన్ని పరిశీలించారు. ఏఈఓ ఆంజనేయులు, రైతులు పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతి ఉత్సవాల పోస్టర్ల విడుదల


కళ్యాణదుర్గం: పోస్టర్లు విడుదల చేస్తున్న మంత్రి కేవీ ఉషశ్రీచరణ్


రాయదుర్గం: మార్కెట్‌యార్డులో పోస్టర్లను విడుదల చేస్తున్న చైర్మన్ భోజరాజ్‌నాయక్

కళ్యాణదుర్గం: గుత్తి సమీపంలోని సేవాఘడ్‌లో ఈ నెల 13,14,15 తేదీల్లో నిర్వహించే సేవాలాల్ జయంతి ఉత్సవాల పోస్టర్లను రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి కేవీ ఉషశ్రీచరణ్ విడుదల చేశారు. మంత్రి క్యాంపు కార్యాలయ ఆవరణంలో గురువారం జీవీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు శివశంకర్‌నాయక్, నాయకులు ఆదినారాయణ రెడ్డి, లోకేష్ నాయక్, ధనుంజయ నాయక్, కృష్ణా నాయక్, మహేష్ నాయక్‌లతో కలిసి మంత్రి జయంతి పోస్టర్లను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ గిరిజనులందరూ జయంతి ఉత్సవాలకు హాజరు కావాలన్నారు.

ఉత్సవాలకు తరలిరండి

రాయదుర్గం: జిల్లాలోని గుత్తి సమీపాన సేవాఘడ్ వద్ద ఈ నెల 13, 14, 15 తేదీల్లో సంత్ సేవాలాల్ ఉత్సవాలు వైభవంగా నిర్వహించ తలపెట్టారని, ఈ వేడుకల్లో గిరిజను లంతా పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని మార్కెట్‌యార్డ్ చైర్మన్ భోజరాజ్‌నాయక్ సూచించారు. గురువారం తన చాంబర్‌లో జీవీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు శివశంకర్‌నాయక్, వైస్ ఎంపీపీ వెంకటేశ్‌నాయక్‌తో కలసి పోస్టర్లను విడుదలచేశారు. కార్యక్రమంలో కల్యాం సురేష్, నాగరాజు, లోకేష్‌నాయక్, వెంకటేశ్‌నాయక్, ధనుంజయ్యనాయక్, కృష్ణానాయక్, మహేష్‌నాయక్ పాల్గొన్నారు.

ఘనంగా ఆంజనేయస్వామి రథోత్సవం


రాయదుర్గం రూరల్: రథాన్ని లాగుతున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి


కణేకల్లు: రథాన్ని లాగుతున్న గ్రామపెద్దలు

రాయదుర్గం రూరల్: మండలంలోని చదం గ్రామంలో గురువారం సాయంత్రం ఆంజనేయ స్వామి రథోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి గొని ఉపేంద్రరెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, రథోత్సవం ప్రారంభించారు. చదం, చదం గొల్లలదొడ్డితో పాటు పరిసర గ్రామాల ప్రజలు తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో రామచంద్రారెడ్డి, గురునాథ్‌రెడ్డి, క్రిష్ణమోహన్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, భీమరెడ్డి, సంజీవరెడ్డి, నీలకంఠారెడ్డి, విజయ్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

వైభవంగా పాండురంగస్వామి రథోత్సవం

కణేకల్లు: విఠల... విఠల పాండురంగ విఠల.. అంటూ శ్రీపాండురంగస్వామి నామాన్ని స్మరిస్తూ భక్తులు రథాన్ని ముందుకు లాగారు. పాండురంగ స్వామి రథోత్సవం తిలకించేందుకు భక్తులు పోటెత్తారు. మండలంలోని గెనిగెర గ్రామంలో గురువారం పాండురంగస్వామి రథోత్సవం వైభవంగా నిర్వహించారు. అనంతరం రుక్మిణీ పాండురంగ స్వామి కల్యాణాన్ని అర్చకులు వేదమంత్రాల నడుమ ఘనంగా చేపట్టారు. వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తరలిరావడంతో గ్రామం కిక్కిరిసిపోయింది. జెడ్పీ మాజీ సభ్యుడు పాటిల్ నాగిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పాటిల్ రవీంద్రరెడ్డి, సీతారామిరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, అంబాపురం భాస్కర్‌రెడ్డి, తిమ్మారెడ్డి, పర్వతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పల్లెల్లో అందుబాటులో పశువైద్య సేవలు


పశుసంచార వాహనాన్ని ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి

బొమ్మనహాళ్: డాక్టర్ వైఎస్సార్ పశు ఆరోగ్య సేవ వాహనం ద్వారా రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతోందని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. బొమ్మనహాళ్ పశువైద్యశాలకు నూతనంగా మంజూరైన పశుసంచార వాహనాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. విప్ మాట్లాడుతూ పశు, జీవ సంపద పరిరక్షణ, పాడి అభివృద్ధి లక్ష్యంగా జగనన్న సర్కార్ వాహనాలను కేటాయించిందన్నారు. మారుమూల ప్రాంతాలకు పశుసేవలు అందని వారు 1962 ట్రోల్ ఫీ నంబర్‌కు కాల్ చేస్తే వాహనం అక్కడి వెళ్లి సేవలందిస్తుందన్నారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి వెంకటరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఈశ్వరరెడ్డి, సర్పంచ్ అనిత, ఎంపీటీసీ తిమ్మప్ప, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, కోటేశ్వరరెడ్డి, ఆనంద్, వన్నూరుస్వామి, అనంతరాజు, రాళ్ల తిమ్మారెడ్డి, రాజప్ప, సర్మస్, లక్ష్మీనారాయణ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తీర్ణత శాతం పెంచాలి

రాయదుర్గం రూరల్/బొమ్మనహాళ్: అధ్యాపకులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠాలు బోధించి పదో తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణతశాతాన్ని పెంచాలని డీఎల్‌డీఓ శంకర్ సూ చించారు. రాయదుర్గం మండలంలోని అవులదట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయ న గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. 'అనంత సంకల్పం'లో భాగంగా వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు తీసుకుని ఉత్తీర్ణులయ్యేలా తీర్చిదిద్దాలన్నారు. అనంతరం ఆయన మండలంలోని బీఎన్ హళ్లి , 74 ఉడేగోళం , ఆవులదట్ల, వడ్రహొన్నూరు సచివాలయాలను తనిఖీ చేసి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ రఘురామారావు, ఎంఈఓ నాగమణి, అవులదట్ల పీహెచ్‌సీ వైద్యులు మాధవ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. అలాగే బొమ్మనహాళ్ మండలంలోని కల్‌హోళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎంఈఓ తిమ్మప్ప తనిఖీ చేశారు.


అనంతపురం ఆర్టీసీ డిపోలో గురువారం నిర్వహించిన రోడ్డు భద్రతా వారోత్సవాల్లో అవార్డు అందుకుంటున్న రాయదుర్గం ఆర్టీసీ సిబ్బంది శేఖర్, డీజీ నాయక్, కే వెంకటేశులు


జీ వెంకటేష్, టీవీ రమణ (కళ్యాణదుర్గం), ఎ.వెంకటేశులు, పీ బాషా, బీఎల్ నారాయణ (ఉరవకొండ)

నేటి నుంచి బ్రహ్మోత్సవాలు

రాయదుర్గం రూరల్: మండలంలోని మల్లాపురం అటవీ ప్రాంతంలో లక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభిస్తామని ఆలయకమిటీ గౌరవాధ్యక్షుడు రామ్మూర్తి స్వామీజీ గురువారం తెలిపారు. 3వ తేదీ ఉదయం 6 గంటలకు ఆలయంలోని మూలవిరాట్‌కు పంచామృతాభిషేకం చేసి, రక్షాబంధనం, అంకురార్పణ, కలశ స్థాపనారాధనతో ధ్వజారోహణ చేస్తామన్నారు. 4వ తేదీ ఉదయం 5గంటలకు సుప్రభాత సేవ, మండల దీక్షాహోమం, మధ్యాహ్నం 11.15 నుంచి 12.15 గంటల మధ్య శ్రీవారి కల్యాణోత్సవం నిర్వహిస్తామన్నారు. అనంతరం ఉచిత వివాహాలు చేపడతామన్నారు. 5వ తేదీ ఉదయం 5 గంటలకు రథాంగ హోమం, 9.15 గంటలకు మడుగుతేరు, 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు బ్రహ్మరథోత్సవం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

వైభవంగా నందీశ్వర విగ్రహ ప్రతిష్ఠ



మాట్లాడుతున్నపీఠాధితాపతి ప్రణవానంద గిరిగురుస్వామి . (ఇన్‌సెట్లో) ప్రతిష్ఠించిన నందీశ్వర విగ్రహం

వజ్రకరూరు: మండలంలోని గూళ్యపాళ్యం గురుదేవా ఆశ్రమంలో గురువారం నందీశ్వర శిలా విగ్రహ ప్రతిష్ఠ వేడుకలు వైభవంగా ప్రారంభమయ్యాయి. స్థానిక ఆశ్రమ పీఠాధిపతి ప్రణవానంద గిరిగురుస్వామి, శివానంద భారతి స్వామి (ఇంచల, కర్ణాటక), దండి నిర్మలానందగిరిస్వామి (అష్టలక్ష్మి పీఠాధిపతి, తెనాలి), కరిబసవ రాజేంద్రస్వామి(గవిమఠం,ఉరవకొండ), విద్యానందస్వామి(హుబ్లీ, కర్ణాటక), స్వయంప్రకాశానందగిరిస్వామి(ఉమామహేశ్వర ఆశ్రమం,గుంతకల్లు), సుధీరానందరిగిస్వామి(నందగోకుల ఆశ్రమం,కర్ణాటక), స్వరూపానందస్వామి (అనంతపురం), శివరామానందభారతీస్వామి(కల్లూరు), ఆత్మానందపురి స్వామి (నయనాలప్ప క్షేత్రం,ఆంధ్రప్రదేశ్), మాతాజీ సుప్రేమానందసరస్వతి (కర్నూలు), మాతాజీ చరణానందగిరి (కొక్కరచేడు), శివానందస్వామి (బెంగళూరు), నిత్యానందభారతీస్వామి(బళ్లారి), మహేశ్వరానంద గిరిస్వామి(లత్తవరం), శివ రామస్వామి(కమలపాడు), మల్లేశరణరు (సద్గురు కుటీరం), తిమ్మప్పస్వామి(బళ్లారి), పసుపులేటి నాగశయన(గుంతకల్లు), రామేశ్వరశర్మ (బెంగళూరు), సిద్ధలింగస్వామి(ఎమ్మిగనూరు) తదితరులు హాజరయ్యా రు. అనంతరం ధర్మధ్వజం ఆవిష్కరించి వైదిక పూజలు, హోమాలు, నిర్వహించారు.అలాగే వేడుకలకు వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి వై.ప్రణయ్‌కుమార్‌రెడ్డి హాజరయ్యారు. శుక్ర, శనివారం కూడా పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. గ్రామస్తులతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వేలాదిమంది భక్తులు హాజరై పూజలు చేపట్టారు.